ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఇంకా మురుగులోనే...

మురుగు నీటిలో ఉన్న కాలనీ రోడ్లు

- ఇళ్ల చుట్టూ దుర్వాసన
- నివాసాల్లో ఉండలేని దుస్థితి
- విజృంభిస్తున్న వ్యాధులు
- నెమ్మదిగా సాగుతున్న పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విజయవాడ

వరద ఆగింది... కానీ మోకాళ్ల లోతు డ్రైయినేజీ మురుగునీటి మధ్యలో ఉండలేక పోతున్నాం...అత్యంత దుర్వాసన...చిన్న పిల్లలు, వృద్ధులు..గర్భిణీ స్త్రీలు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ఎల్‌బిఎస్ నగర్‌కు చెందిన మాదా లక్ష్మీ ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. భోజనం తరువాత... ఇళ్ల చుట్టూ ఉన్న మురుగునీటిని బయటకు పంపించే మార్గం చూడండయ్యా... పటేల్‌నగర్‌కు చెందిన ప్రమీల సిపిఎం నేతల వద్ద వాపోయారు. ఇదే రీతిలో ఎల్‌బిఎస్ నగర్, పైపులురోడ్డు ఏరియాలను ఆనుకొని ఉన్న పట్టణ లిమిట్స్‌లోని అంభాపురం ఏరియా ఇంకా చెరువును తలపిస్తుంది. వరద పోయి మూడు...నాలుగు రోజులవుతున్నా... సింగ్‌నగర్ ఏరియాలోని పలు ప్రాంతాలు ఇంకా మురుగునీటి మధ్యలోనే పేద ప్రజలు సహజీవనం చేయాల్సి వస్తోంది. వాంబేకాలనీ, ఎక్సెల్‌ప్లాంట్ వెనుక శాంతినగర్, ఎల్‌బిఎస్ నగర్, రాజీవ్‌నగర్, కండ్రిక, ఉడా కాలనీ, రాధానగర్, ఆర్‌ఆర్‌నగర్, పాయకాపురం

తదితర ప్రాంతాల్లో లో లెవల్ సందుల్లో, వీధుల్లో డ్రైయినేజీ వాటర్ పెద్ద ఎత్తున నిలిచిపోయింది. వైఎస్ఆర్ జక్కంపూడి కాలనీ చుట్టుపక్కల ఇంకా పెద్ద ఎత్తున నీరు ఉంది. ఇదే విధంగా ఊర్మిళానగర్, కబేళా, తారకరామానగర్ తదితర ఏరియాల్లో ఇళ్ల మధ్యలో నీరు ఇంకా బయటకు పోలేదు. వరద బాధితులకు మురుగునీటి సమస్య ఎంత జఠిలంగా ఉందో ఆ స్థాయిలో ప్రభుత్వ చర్యలు లేవని బాధిత ప్రజలు వాపోతున్నారు. వందల సంఖ్యలో వాహనాలు ఏర్పాటు చేసి వీధులన్నీ క్లీనింగ్ చేయిస్తున్నామని నగర పాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు పేపరు ప్రకటనలకు ఇస్తున్నంత ప్రచారం... ఆచరణలో ఆయా ప్రాంతాల్లో ఆ వాతావరణం కనిపించడం లేదు. మోకాళ్లలోతు మురుగు మధ్యలో పేద ప్రజలు ఉండక తప్పడం లేదు. మురుగునీరు తోడేయాలని స్థానిక ప్రజలు ఎంత ప్రాధేయపడుతున్నా... (మిగతా 2లో)

ఇల్లు కోల్పోయి రోడ్డు పక్కన గుడారంలో నివశిస్తున్న మహిళను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి, కె.ప్రభాకర్ రెడ్డి

ఎవరిని కదిలించినా కన్నీటి కష్టాలే

- ఎక్కడ చూసినా మురుగు కూపాలే
- సిపిఎం రాష్ట్ర బృందం పర్యటనలో కళ్లకు కట్టిన దృశ్యాలు

వార్త మెయిన్‌లో

ఏడు కేంద్రాల్లో భోజనం ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ: మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సహకారంతో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయవాడ సింగ్‌నగర్, వన్‌టౌన్‌లో ఏడు ఆహార పంపిణీ కేంద్రాలు నిరాఘాటంగా నడుస్తున్నాయి. ఇప్పటికే నిర్వహిస్తున్న ఆరు కేంద్రాలతో పాటు కొత్తగా కండ్రిక (రాధానగర్)లో మరొక కేంద్రాన్ని బుధవారం సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ప్రారంభించారు. పైపుల రోడ్డు, వాంబేకాలనీ, రాజీవ్‌నగర్, సింగ్‌నగర్ (కృష్ణా హోటల్ సెంటర్), రాజరాజేశ్వరీపేట, (మిగతా 2లో)

తోట్లవల్లూరులో పంటలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

వరద నష్టం వివరాల సేకరణ

- కృష్ణాలో కేంద్ర బృందం పర్యటన
- రూ.1200 కోట్లు నష్టం : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు, గుడివాడ, తోట్లవల్లూరు

అధిక వర్షాలు, వరదల వల్ల కారణంగా కృష్ణాజిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణియం నేతృత్వంలో సభ్యులు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్‌కుమార్, హైదరాబాద్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ సైంటిస్ట్ డాక్టర్. ఎస్‌విఎస్‌పి శర్మ పెనమలూరు, గుడివాడ, పామర్రు నియోజకవర్గాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వరద నష్టం పరిస్థితిని కేంద్ర బృందానికి వివరించారు. పెనమలూరు, కంకిపాడు మండలాల్లోని యనమలకుదురు, పెదపులిపాక, చోడవరం, మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించిన బృందానికి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘాల నాయకులు కేశవరావు, హరిబాబు, పంచకర్ల రంగారావు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఆర్‌డిఓ రాజు, మద్దూరు సర్పంచ్ చిప్పల రాందాస్ (మిగతా 2లో)

నేడు ఎన్‌టిఆర్ జిల్లాలో పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ: వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టం అంచనాకు కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని బృందం గురువారం ఎన్‌టిఆర్ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)కు పడిన గండ్లు, ఇబ్రహీంపట్నం, రాయనపాడు తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి జరిగిన నష్టం, జక్కంపూడి, సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటిస్తుందని పేర్కొన్నారు.

నష్టం వివరాలు తెలియజేస్తున్న కలెక్టర్ బాలాజీ

కేంద్ర బృందానికి నష్టం గురించి వివరిస్తున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

నిబంధనలు సడలించి ఆదుకోవాలి

కేంద్ర బృందానికి రైతు, కౌలురైతు సంఘాల వినతి

ప్రజాశక్తి-కంకిపాడు: ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం నామమాత్రంగా ఉందని, నిబంధనలు సడలించి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలంలో పర్యటించిన కేంద్ర బృందానికి నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం రాష్ట్ర (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

వరద నష్టం వివరాల సేకరణ

నష్టం వివరాలను తెలియజేశారు. పెదపులిపాకలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, వరదలకు నీట మునిగిన ఇళ్లను, చోడవరంలో బొప్పాయి, అరటి పంటలను కేంద్ర బృందం పరిశీలించింది. పామర్రు నియోజకవర్గంలోని తోట్లవల్లూరు మండలం రొయ్యూరులో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కేంద్ర బృందాన్ని కలిసి వరద నష్టం వివరించారు. సంబంధిత ఫొటోలను చూపించి రైతులను ఆదుకోవాలని కోరారు. గుడివాడ నియోజకవర్గంలో నందివాడ మండలంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బృందానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్‌డిఒ పద్మావతి బుడమేరు వరద నష్టం వివరించారు. తొలుత పుట్టగుంట వద్ద నీట మునిగిన బుడమేరు బ్రిడ్జి, చేపల చెరువులు, పంటల పొలాలను పరిశీలించారు.

కృష్ణాలో రూ.1200 కోట్ల నష్టం : కలెక్టర్

కృష్ణాజిల్లాలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, వరదలకు వ్యవసాయ అనుబంధ రంగాలు, రహదారులు, ఇరిగేషన్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర రంగాల్లో రూ.1200 కోట్ల నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కేంద్ర అధికారుల బృందానికి తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఏపీఎస్డిఎమ్ఏ) కార్యాలయ భవనంలో బుధవారం కేంద్ర బృందంతో జిల్లా అధికారులు సమావేశమయ్యారు. అధిక వర్షాలు, వరదలకు జిల్లాలో సంభవించిన నష్టం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. భారీ వర్షపాతం, ఎగువ నుంచి కృష్ణానదికి భారీ మొత్తంలో వరద నీరు రావడం, బుడమేరు పొంగి ప్రవహించడంతో పాటు గండ్లు పడటం అధిక నష్టం వాటిల్లడానికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. ప్రస్తుత ప్రకృతి వైపరీత్యం వల్ల జిల్లాలో వ్యవసాయం రూ.385.24 కోట్లు, ఉద్యానవన పంటలు రూ.108 కోట్లు, ఆక్వాకల్చర్ రూ.4.23 కోట్లు, పశుసంవర్ధక రూ.22.1 లక్షలు, పరిశ్రమలు రూ.34.43 లక్షలు, ఇరిగేషన్ రూ.506 కోట్లు, రోడ్లు భవనాలు రూ.69 కోట్లు, పంచాయతీరాజ్ రూ.60 కోట్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం రూ.51.40 కోట్లు, విద్యుత్ రూ.15 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలు రూ.2.03 కోట్లు కలిపి మొత్తం రూ.1200 కోట్ల నష్టం వాటిల్లిందని కలెక్టర్ తెలిపారు. సమావేశం ముగిసిన అనంతరం కలెక్టర్ బాలాజీ, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరితో కలిసి కేంద్ర బృందం ఫొటో ప్రదర్శనను పరిశీలించింది.

ఏడు కేంద్రాల్లో భోజనం ఏర్పాట్లు

రాజీవ్‌నగర్, వన్‌టౌన్ ఊర్మిళానగర్ సెంటర్‌లో ఆహారం పంపిణీ కేంద్రాలు దిగ్విజయంగా నడుస్తున్నాయి. ఊర్మిళానగర్ సెంటర్‌లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం పంపిణీ చేస్తుండగా, మిగిలిన కేంద్రాల్లో రెండు పూటలా భోజనం వడ్డిస్తున్నారు. ఒక్కో కేంద్రం వద్ద వరద బాధితులు వందలాదిగా బారులు తీరుతున్నారు. భోజనం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం కాగా పోలీసు అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఇతర శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో భోజనం కేంద్రాలకు తరలివస్తున్నారు. వివిధ వర్గాల నుంచి భారీ మొత్తంలో కోట్లాది రూపాయలు విరాళాలు పొందుతూ పెద్దఎత్తున యంత్రాంగం కలిగిన రాష్ట్ర ప్రభుత్వం కూడా భోజనం ఏర్పాటు చేయలేకపోతుందని, ఈ కష్టకాలంలో సిపిఎం ఆహార కేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కేంద్రాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పర్యవేక్షిస్తుండగా, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోయి సత్యబాబు, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ, ఎంబివికె రాష్ట్ర బాధ్యులు యువి రామరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణ, ఎన్ నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ అశోక్, కె ప్రసన్నకుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు టి ప్రవీణ్, సోమేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, బాబూరావు, వై. సుబ్బారావుచింతల శ్రీను, ఎస్‌కె నిజాముద్దీన్, పి కృష్ణమూర్తి, బి రాంబాబు, పి సాంబిరెడ్డి, టి శ్రీనివాస్, ఎంవి రామణ, పి ప్రసాద్, అప్పారావు, పీర్ సాహెబ్ తదితరులు కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

ఇంకా మురుగులోనే...

బండ్లు అందుబాటులో లేవని తామైనా ఏమి చేయలేమని మునిసిపల్ సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లల్లో పాడయిపోయిన పరుపులు, దిండ్లు, ఇతర సామాగ్రి వీధుల్లో దర్శనమిస్తుండగా, మరొక వైపున మురుగు తిష్టవేసి ఉంటూనే ఉంది. వరద నీరు బయటకుపోయినా కానీ ఇంకా రెండడుగుల లోతు మురుగు... ముక్కులు పగిలే దుర్వాసన, విపరీతమైన దోమలు, ఈగలతో విషజ్వరాలు విజృంభిస్తూ పలు ప్రాంతాల ప్రజలు మంచం పట్టారు. వరద నీరు బయటకు పోయినా ఇళ్లల్లో పేరుకుపోయిన మేటవేసిన బురద మట్టిని క్లీన్ చేసుకోవడానికి కనీసంగా నీరు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద ఉధృతిలో సర్వం కోల్పోయిన ప్రజలు... ఇళ్లల్లో నీటమునిగిన పరుపులు... దిండ్లు, దెబ్బతిన్న ఇతర వస్తువులను బయట చెత్త కుప్పల్లో పడేస్తూ ఇళ్లతో పాటు వాటి పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికయినా ప్రచారార్భాటాలకు పరిమితం కాకుండా... చిత్తశుద్ధితో ప్రజలను మురుగు నుంచి బయటపడేసే దిశగా చర్యలుఉండాలని, దానికనుగుణంగా వాహనాలు ఏర్పాటు చేసి, సత్వరమే మురుగునీటిని బయటకు పంపించే మార్గంతో పాటు ఇళ్ల క్లీనింగ్, వీధుల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, తొలగించి, బ్లీచింగ్, సున్నం పిచికారి చేసి దోమల నివారణా చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చి విషజ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని వరద బాధితులు కోరుతున్నారు.

నిబంధనలు సడలించి ఆదుకోవాలి

అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదల వల్ల కంద, పసుపు, చెరుకు, తమలపాకు, వరి తదితర పంటలన్నీ పూర్తిగా పాడైపోయాయని చెప్పారు. కంద రైతులు విత్తనానికి లక్ష రూపాయల దాకా ఖర్చు పెట్టారని తెలిపారు. నెల రోజుల్లో కంద పంట చేతికొచ్చే సమయానికి రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం నామమాత్రంగా ఉందని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను రద్దు చేసి, కొత్త పంటలు వేసుకోవడానికి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. వరదల్ని జాతీయ విపత్తుగా ప్రకటించి మొదటి విడతగా పది వేల కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రంగారావు, రైతు సంఘం మండల కార్యదర్శి దుర్గాప్రసాద్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింట్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తలుపనది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కోట వాణి, W/o. కోట కృష్ణ, వయస్సు :** 32సం॥లు, **నివాసు :** డోర్ నెం.2-93, పాత తిరువూరు పట్టణం, తిరువూరు మండలం, తిరువూరు సబ్‌రిజిస్ట్రారు ఇలాకా **NTR** జిల్లా, ఆంధ్రప్రదేశ్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : NTR జిల్లా, తిరువూరు సబ్‌రిజిస్ట్రారు యిలాకా, తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయితీ, నడిం తిరువూరు గ్రామలెక్కల దాఖలా, పైన తెలిపిన విధముగా నాకు సంక్రమించిన రీ.సర్వే.నెం.92/1హెచ్3 రు దాఖలా నా తాలూకు నీకు దఖలు పరిచిన య॥ 0.02 సెంట్లు అనగా చ॥గ॥ **96.8** లు లేక **80.92** చ॥మీటర్లు (**డాక్యుమెంట్ నెం.: 7718/2024**)గల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** గొల్లమందల సుదర్శనం గారి స్థలము అందలి యిల్లు, **పడమర :** నల్లగట్ల భాగ్యమ్మ గారి స్థలం, **ఉత్తరం :** మలిపెద్ది శరత్‌బాబు గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం. సెల్ : 9849246278

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
O.S. 1640/2023

Between :
M/s Lakshmi Finance Pvt. Ltd.,
Reptd by G.Suresh ..... Plaintiff
And
Thota Mohana Rao and another
... Defendants

To,
ప్రతివాది నెం :2 : Chenchu Venu Gopal, S/o Srinivas, Dr. No. 2623, NSC Bose Nagar, Kandrika, Payakapuram, Vijayawada, NTR District - 520015.

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 2వ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది. 27-9-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 27-9-2024

ఇట్లు
ఐ.వెంకటేశ్వరరావు, బి.కాం., బి.ఎల్.,
ఐ.విక్రమ్ కుమార్, బి.ఎ., ఎల్‌ఎల్.బి.,
అడ్వకేట్స్,
డోర్ నెం: 29-27-66, సూర్యనారాయణవీధి,
సూర్యారావుపేట, విజయవాడ-2
సెల్ నెం: 98481 50815, 9502368338

మహారాజశ్రీ తెనాలి1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 649/2022 in IA 141/2022 in OS 478/2020

బిట్వీన్:
Shaik Habiba Khatun Bibi
.... పిటీషనర్ / Proposed 2nd Respondent
ఎదిరి
Pathan Sadik Ali Khan (వాది) and others
.... రెస్పాండెంట్స్

To,
R2 : Pathan Kaja Khan S/o Mastan Khan, D.No. 8-6-10, Near Raja Cool Drinks, Lakshmaiah Street, Panja Center, Vijayawada, Krishna District (ప్రతివాది)

పై నెంబరులో దావాలో పిటీషనర్‌ను 2వ రెస్పాండెంట్‌గా చేర్పించమని I.A. No. 649/2022 పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 27-09-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 27-09-2024

గ్రంధి జయరామకృష్ణ,
పిటీషనర్ తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 94409 89840

ప్రకటన

నా క్లయింట్ బొమ్మినాయుని శివనాగరాజు, తండ్రి : సత్యనారాయణ, వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన యాజమాన్య బదిలీలు రిజిస్ట్రార్ విల్లు నెం.545BKIII /2020 ది. 21-12-2020, మరియు లింక్ దస్తావేజు నెంబర్ 2699/2006 గా ది. 24-02-2006 రిజిస్ట్రేషన్ జరిగి వున్నాయి. సదరు ఆస్తికి సంబంధించి పన్ను, విద్యుత్ సర్వీసు కూడా నా క్లయింటు పేరుపైకి బదిలీ జరిగినది. షెడ్యూల్ ఆస్తి వివరాలు : కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, బావాజీపేట, టి.యస్.నెం. 715 మరియు 122, మున్సిపల్ వార్డు నెం. 19 రెవెన్యూ వార్డు నెం.8 డోర్ నెం. 24-10-14, చ.గ. 125, గ్రౌండ్ ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్ డాబా హద్దులు తూర్పు : కె.బసవయ్య, దక్షిణం : ఎం.సుబ్బారావు, పడమర : రాజవీధి, ఉత్తరం : కె.రామచంద్రరావు, ఎ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోపుగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేస్తున్నాను.

కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్.టి.ఆర్. బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు,
విజయవాడ. ఫోన్ : 95818 73334

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు :: విజయవాడ
ఓ.ఎస్.నెం.228/2025

బిట్వీన్:
బి అన్నపూర్ణ దేవి .... వాది
మరియు
కోనేరు పూర్ణచంద్రరావు మరియు 4 ఇతరులు
..... ప్రతివాదులు

ప్రతివాది నెం.2:
కోనేరు ఝాన్సీలక్ష్మి, భర్త. కోనేరు పూర్ణచంద్రరావు, హిందూ, 63 సం.లు, డోర్ నెం. 39-2-19ఎ, ప్లాట్ నెం. 30ఎ, సిటీ సెంట్రల్ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-10

ప్రతివాది నెం.4:
కోనేరు కళ్యాణి శ్రీ, తండ్రి. కోనేరు పూర్ణచంద్రరావు, హిందూ, 40 సం.లు, అన్నపూర్ణ రెసిడెన్సీ, కాఫీ డే దగ్గర, డీ.వి. మనోర్ రోడ్, విజయవాడ-10.

ఇందలి పైన తెలిపిన కేసులో మీ ఇరువురు 2, 4 ప్రతివాదులుగా ఉన్నారు. మీరు కోర్టు నందు హాజరు నిమిత్తం ది 14-10-2024వ తేదీన పై తెలిపిన కోర్టు నందు వాయిదా వేసి ఉన్నారు. కావున ప్రతివాదులు అయిన 2 మరియు 4 వారులు సదరు వాయిదా నాడు ఉదయం 10:30 నిమిషాలకు స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై పైన తెలిపిన కేసులో మీ వాదన కొనసాగించగలరు. అట్లు కాని పక్షంలో పై కేసును మీ పరోక్షము నందు విచారించి తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేదీ: 14-10-2024

వి. లక్ష్మీనారాయణ, అడ్వకేట్
29-13-18, కాళేశ్వరరావు రోడ్డు,
సూర్యారావుపేట, విజయవాడ-2
సెల్. 9848536066

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P. No. 436/2023 in O.S. No. 775 / 2017

Between :
Nune Srinivasa Rao ... DHR
AND
Md. Sirajuddin .... JDR

నోటీసు

ఇందులోని డిక్రీ హోల్డరు, జెడిఆర్‌పై డిక్రీ అమలుకు పిటీషన్ వేసియున్నారు. సదరు కోర్టువారు పిటీషన్‌లో ఆర్డర్ 21 రూరల్ 22 క్రింద నోటీసు ఆర్డరు వేసియున్నారు. కోర్టువారు పలుమార్లు నోటీసు పంపినప్పటికీ మీరు అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కనుక శ్రీ కోర్టువారు పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు అందజేయ వలసినదిగా ఆర్డర్ వేసియున్నారు. కనుక తమరు ది. 24-9-2024న ప్రత్యక్షంగా గానీ, లేక పరోక్షంగా గానీ కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. హాజరు కాని యెడల కోర్టువారు తమని పరోక్షమున ఉత్తర్వులు ఇవ్వగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-09-2024

ఇట్లు
జి.రాజేంద్రప్రసాద్,
అడ్వకేట్,
డోర్ నెం. 32-5-2, జి.ఎఫ్-103,
శివరామ్ టవర్స్, ప్రజాశక్తి నగర్,
విజయవాడ-10. సెల్ నెం. 9398623002.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT AND SESSION JUDGE AT VIJAYAWADA
E.P. No. 479/2022 in A.O.P. 1049/2011

M/s. Shriram Transport Finance Company Limited, rep. by authorised signatory Y.Koteswara Rao, ... DHR/ Claimant
AND
1) Shaik Mastan Vali
2) Vaddi Ramesh ... JDRs / Respondents

పై నెంబరు ఆర్బిట్రేషన్ E.P. No. 479/2022 in A.O.P. 1049/2011లో జెడిఆర్ నెం.2 అయిన మీకు హాజరు నిమిత్తం పైన తెలిపిన కోర్టులో ది. 4-10-2024 వ తేదీన వాయిదా అయివున్నది. కావున జెడిఆర్-2 అయిన మీకు ది. 4-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టు నందు హాజరై పై కేసు నందు మీకు గల ఆక్షేపనలు వున్న యెడల పైన తెలిపిన తేదీన పై కోర్టు నందు హాజరై తెలుపుకోగలరు. లేనిచో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని శ్రీ కోర్టువారు భావించి మీ పరోక్షంగా పైన తెలిపిన కేసును తీర్మానించబడెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 04-10-2024

ఇట్లు
సిహెచ్.రవికుమార్,
అడ్వకేట్,
డోర్ నెం. 48-16-34, కామినేని నగర్,
బల్లెంవారివీధి, విజయవాడ - 520 007,
కృష్ణాజిల్లా. సెల్ నెం : 94412 66502.

Notice
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI
I.P.No.52/2021

Between:
Pasumathy Samuel Diamand Babu
...Petitioner
And
Kurra Sudarsan & 43 Others
....Respondents

To,
R-8:G.Chandra Sekhar Reddy,
S/o.Lakshma Reddy, R/o. D.No.13- 14/1,
Triveni Apartments, Chuttugunta,
Vijayawada, Krishna Dist.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషనులో 8వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు ముట్టనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయమని ది.18-09-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:18-09-2024

S.రామకృష్ణ, పిటీషనరు తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్:98666 21508

నోటీసు
IN THE COURT OF THE XVI ADDL. CISTRICT JUDGE::NANDIGAMA
G.W.O.P.No.53/2024.

Between:
Nalladi Arjuna Rao. ....PETITIONER.
And
NIL ..... RESPONDENTS.

పైన పేర్కొనబడిన పిటీషనులో పిటీషనర్ దిగువ షెడ్యులు ఆస్థిని కుటుంబ ఖర్చుల నిమిత్తం మరియు మైనర్ కుమార్తె వైద్య ఖరుల నిమిత్తం పిటిషనర్ మైనర్ అయిన నల్లాడి అంజని చెందిన అమ్ముటకు నిశ్చయించినారు. పై అమ్మకమునకు ఎవ్వరికైన అభ్యంతరములు యున్నచో, అభ్యంతరములు తెలుప గలందులకు 2024 సం॥ సెప్టెంబరు నెల 20వ తేదీన 10.30 గంటలకు యీ కోర్టులో హాజరయు అభ్యంతరములు తెలుపగలరు. పై చెప్పబడ్డ దినమందు మీరు హాజరుగాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు ఆ పిటీషనును విమర్శ చేసి తీర్మానించట మగునని మీరు తెల్సుకోవలసినది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, నందిగామ స॥ రి॥ యిలాకా, నందిగామ మండలం, నందిగామ గ్రామంతాలుకు, ఆర్.ఎస్.నెం. 614/3 మరియు 614/4 లో య.2.28 సెం॥ ల మింజుమలే 591.5 చదరపు గజములకు హద్దులు
తూర్పు - యర్రంనేని అనూరాధ గారి స్థలం
దక్షిణం - సోమిశెట్టి కోటేశ్వరరావు వగైరాల స్థలం
పడమర - వడ్లమూడి రామారావు గారి స్థలం
ఉత్తరం - బజారు

T.V.V.SANGAMESWARA SARMA
ADVOCATE, NANDIGAMA

వరద ఊడ్చేసింది

- వందల ఎకరాల్లో కుళ్లిన పంటలు
- కౌలు రైతుల కంట కన్నీరు

కుళ్లిపోయిన వరిపంట

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా డెల్టా ప్రాంత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వరి సాగు చేసిన అన్నదాతలు వరుణుడి దెబ్బకు గడ్డు పరిస్థితే చవిచూడాల్సి వస్తోంది. నాట్లు కుళ్లిపోయి పొలాలు జలాశయాలు మాదిరిగా తయారయ్యాయని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుడమేరును ఆనుకుని ఉన్న గ్రామాల్లో వరి పొలాలు ముంపులోంచి బయటపడడానికి మరి కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగి, దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందంటూ వాపోతున్నారు. ఖరీఫ్ ఆరంభంలో సాగునీటి ఎద్దడి నెలకొనడం, వర్షాలు పడకపోవడంతో నాట్లు వేసేందుకు రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. వీటిని అధిగమించి దాదాపుగా నాట్లు ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత వర్షాలు పడ డంతో కర్షకులు కొంత సంబరపడ్డారు. ఈ ఏడాది ధాన్యం సజావుగా చేతికొస్తుందనే ఆశాభావంతో ఉన్న తరుణంలో భారీ వర్షాలకు, బుడమేరు ముంపునకు పూర్తిగా నీట మున గడంతో ఎన్నో వ్యయ, ప్రయాసల కోర్చి సాగు చేసిన రైతులు డీలా పడిపోయారు.

రూ. 2లక్షలు పెట్టుబడి పెట్టా : రాము

కౌలు రైతు, దావాజీ గూడెం,

పదెకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశా. సరిగ్గా మొదటి విడత ఎరువులు వేసిన తర్వాత వర్షాలు పడ డంతో పైరు అంతా నీటిలో కుళ్లిపోతుంది. పంట చేతికి వస్తుందని ఆశలు కనిపించడం లేదు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు. పుట్టెడు కష్టాల్లో మునిగి పోయాం. ప్రభుత్వం ఆదుకుంటేనే కోలుకుంటాం.రుణాలు రద్దు చేయాలి.

ప్రభుత్వం వాదుకోవాలి :

రవి, కౌలు రైతు, సావర గూడెం,

నాలుగెకరాల్లో వరి సాగు చేశా. మొత్తం కౌలుకు తీసుకున్నదే. ఎకరాకు రూ.20 వేలు వ్యయమైంది. పైరు ఎదిగే దశకు వచ్చిన తర్వాత వర్షాలు పడటంతో, ఎంత వరకు నిలబడుతోంది. ఏ మేరకు దిగుబడి వస్తుం దనేది అనుమానమే. పది రోజులైనా పొలం జాడ కన్పిం చని విధంగా ముంపులో ఉంది. దీంతో పైరు కుళ్లిపో తోంది. పెట్టుబడి మొత్తం నష్టపోవాల్సి వస్తుంది.

నీటిలోనే వరిచేలు , మాధవ, కేసరపల్లి,

వరద నీటిలోనే వరి పైరు మునిగింది. నాలుగైదు రోజులకు బయటపడుతుందిలే. ఎలాంటి ఇబ్బంది రాదనే నమ్మకంతో ఉంటే, అనూహ్యంగా బుడమేరు వరద దెబ్బ కొట్టేసింది. పది రోజులు నుంచి పొలమంతా చెరువులా కన్పి స్తోంది. ఇప్పటికే ఎకరాకు రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. లక్ష పెట్టుబడి పెట్టాను. అది కూడా చేతికి వస్తుందో, రాదోనన్న భయంగా ఉంది. ప్రభుత్వం రుణాలు రద్దు చేయడంతో పాటు నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలి.

గండి పూడ్చండి మహాప్రభో

ఏలూరు కాల్వకు పడిన గండి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాల్వకు పడిన గండిని పూడ్చే నాధుడు లేకుండా పోయాడు. వేల ఎకరాల్లో పంటలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారం రోజులు అవుతున్నా కాలువ నుంచి నీరు పొలాల్లోకి వెళుతూనే ఉంది. ఈ గండిని పూడ్చేందుకు ఇరిగేషన్ అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు. రైతులు పూర్తిగా నష్టపోయిన తర్వాత గాని కళ్ళు తెరుస్తారా అని ప్రశ్నిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కాలవ కట్టకు గండి కొట్టారు. 10 మీటర్ల బారున గండి ఏర్పడింది.జగనన్న కాలనీకి వెళ్లే దారి సదుపాయం లేకుండా పోయింది. వరద నీటిలోనే జనం ఉండిపోయారు. కాల్వకు పడిన గండిని పూడ్చేందుకు అధికారులు చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని కోరుతున్నారు.



కలెక్టరుకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బుడమేరు ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : బుడమేరులోని ఆక్రమణలు తొలగించాలని, బ్రిడ్జి ఎత్తు పెంచాలని సిపిఎం సెంట్రల్ కేంద్ర బందానికి మెమొరాండం అందించారు. బుధవారం వరద బాధితుల కష్టాలను తెలుసుకోవటానికి కేంద్రం బందం నందివాడ మండలం పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా సిపిఎం గుడివాడ మండల కమిటీ కేంద్ర బందానికి రివర్ కన్వెన్షన్ ప్రకారం నిధులు కేటాయించి ఆక్రమణలు తొలగించాలని, పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.20వేలు ఇవ్వాలని, ఈ వరదల వలన వ్యవసాయ పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిసెట్టి నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్సిపి రెడ్డి, తెలుగు రైతు నాయకులు చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొండపల్లి సుబ్బారెడ్డి, మురళీ కష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ,కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె వి.రామకృష్ణయ్య లు ప్రకటనలో తెలిపారు. కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలు మరియు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లెయిములు మరియు అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకొన వచ్చున్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుడివాడ, నూజివీడు, నందిగామ, అవనిగడ్డ, కైకలూరు, గన్నవరం, తిరువూరు, జగ్గయ్యపేట, బంటుమిల్లి, మైల వరం, ఉయ్యూరు మరియు మొవ్వ కోర్టుల ఆవరణలో ఈ జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు.

పంట నష్టం జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సంబందిత రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీ కష్ణ తెలిపారు. ఆగష్టు నెలాఖరుకు, సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఘంటసాల మండలంలో పంట పొలాల్లో 33 శాతం పైగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామాలకు చెందిన రైతుల వివరాలను ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏవో మురళీ కష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాలకు పంటలు నీట మునిగి 33 శాతానికి పైగా నష్టపోయిన రైతుల వివరాలను గ్రామస్థాయిలో అధికారులు సేకరించా రన్నారు. ఘంటసాల మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల్లో ఆయా గ్రామాలకు చెందిన రైతుల వివరాలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శించినట్లు చెప్పారు. ఆయా జాబితాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో ఈ నెల 16వ తేదీ లోపు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు.

ఆర్థిక చేయూత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం బైపాస్ రోడ్డు ఏరియాలో నివసిస్తున్న పుట్టి రమేష్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో గత 2 సంవత్సరాలుగా బాధపడుతూ తీవ్రమైన అనారోగ్యంతో గత నెలలో మృతిచెందారు. చికిత్స సమయంలో వారి కుటుంబం అనేక అప్పులు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబసభ్యులకు మైత్రీ ఫౌండేషన్ రూ.13,000 చెక్కు అందించింది. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సెక్రటరీ రాధా కష్ణ పాల్గొన్నారు.

కృష్ణానదిలో మృతదేహం గుర్తింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక కష్ణా నది సమీపంలో బుధవారం ఉదయం కొట్టుకొచ్చిన శవాన్ని రేపల్లెకు చెందిన మన్నే పూర్ణచంద్రరావు(70)గా గుర్తించారు.మూడు రోజుల క్రితం ఇంటి దగ్గర నుండి వెళ్లిన పూర్ణచంద్రరావు తిరిగి రాకపోవడంతో భార్య ఉమాదేవి రేపల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కష్ణా నదిలో ఓ శవం దక్షిణ చిరువోలు లంక నదిలో ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు విచారణ జరపగా పూర్ణచంద్రరావు బంధువులు శవాన్ని గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడిపోయి ఉండవచ్చునని భావిస్తున్నారు. పూర్ణచంద్రరావు మానసిక స్థితి కూడా సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. శవానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు

భవనం పైనుంచి పడి కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో ప్రధాన సెంటర్ సమీపాన అపార్ట్మెంట్ పని చేస్తూ ప్రమాదవ శాత్తు కి ఒదపడి కార్మికుడు బుధవారం మృతిచెందాడు. పట్టణ పోలీసుల వివరాల ప్రకారం తో ట్లవల్లూరు మండలం గరిక పర్రుకు చెందిన బండి సుబ్బారావు (57) లింగమూర్తి సెంట్ర ల్ అపార్ట్మెంట్లో పనిచేసేందుకు వచ్చి తాడుకట్టిన బల్లపై కూర్చుని అపార్ట్మెంట్ వెలుపల గోడలపై పెరుగుతున్న మొక్కలు తొలగిస్తూ జారికిందపడి అక్కడికక్కడే మతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సుబ్బారావు మతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

సిపిఎం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల వరద ఉధతికి నిరాసులైన ముంపు గ్రామాలలో బాధితులకు జిల్లా సిపిఎం పిలుపుమేరకు గన్నవరం సిపిఎం, సుందరయ్య విజ్ఞాన కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం వెలివోలు, చల్లపల్లి, లక్ష్మీపురం గ్రామాలలో వరద బాధితులకు బుధవారం దుస్తులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం పట్టణ కార్యదర్శి మినప నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కైలా ఏసుదాసు, టీవీ శ్రీనివాస్, చల్లపల్లి మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాము నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : చల్లపల్లిలో వరద లకు మునిగిపోయి ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఇవ్వడానికి దుస్తులను గన్నవరం నుంచి బుధవారం తరలించారు. గన్నవరం శ్రీనగర్ కాలనీలో ప్రజల నుంచి సమీకరించిన దుస్తులను వాహనంలో చల్లపల్లికి తీసుకువెళ్లారు. అక్కడ వరద బాధితులను కలిసి వాటిని పంపిణీ చేస్తారని సిపిఎం నాయకులు కల్లం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియ దాసు, ఏసుదాసు,మినప నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెనమలూరు : వరద బాధితుల సహాయార్ధం పెదపులిపాకలోని ఎం.వి.ఆర్ కాలనీ, జనతా కాలనీ ,శ్రీ నగర్ కాలనీలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, అరబిందో ఫార్మా కంపెనీ వారి ఆర్థిక సహాయంతో వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం నాలుగు రోజుల నుంచి జరుగుతోందని, మరో నాలుగు రోజులు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడిగడప మున్సిపల్ కమిటీ షేక్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-మోపిదేవి : సిపిఎం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాలైన మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామం లో బుదవారం దుస్తుల పంపిణీ చేశారు. సిపిఎం గన్నవరం పట్టణ కార్యదర్శి మినప నాగేశ్వరరావు గన్నవరం మండల కమిటీ సభ్యుడు కైలే జేసుదాసు ,టి.వి శ్రీనివాసరావు, మోపిదేవి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషు ఎంపీటీసీ సభ్యులు చందన రంగారావు, కే కొత్తపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ అరుణ కోడూరు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పనాతి తాతయ్య చల్లపల్లి మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

పెనమలూరు మండలంలో...

మోపిదేవిలో...

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రయాణికులు 9959 2254 66 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు, తోట్లవల్లూరు, పెనమలూరు, విజయవాడ రూరల్ మండలాల్లో ఉన్న టీచర్స్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు జరిగాయి. సొసైటీ అధ్యక్షుడిగా ఇంటూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పీకా ఇమ్మానుయేలు, కార్యదర్శిగా కె.కెజియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బి.మౌలాల్, అబ్దుల్ ఖాలిక్, మీర్జా.హసనైన్, పి వెంకటేశ్వరరావు, పిడి ప్రసాదరావు, జి జయరాజు, బి.సునీత,కె.జె.మోహన్ రావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎస్టియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్, ఆర్థిక కార్యదర్శి కే మాధవరావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ఎన్ ప్రసాదు, ఎస్టీయూ నాయకులు యు.టైటస్ పాల్ పాల్గొన్నారు.

వీడని వరద కష్టాలు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
గురువారం
12 సెప్టెంబర్ 2024

చంద్రబాబుకు విరాళం అందిస్తున్న దృశ్యం

విసన్నపేటలో సరుకులు అందిస్తున్న దృశ్యం

అవనిగడ్డలో మత్స్యకారుల వలలు పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్

గన్నవరం మండలంలో పాడైన వరిపంట

గన్నవరం మండలంలో దుస్తులు సేకరించిన సిపిఎం నాయకులు

ఇబ్రహీంపట్నంలో సిపిఎం ఏర్పాటు చేసిన అన్నదానం

ప్రకాశం బ్యారేజీవ వద్ద బోటును తీస్తున్న దృశ్యం

విజయవాడలో పాడైన ఏసీలు

విజయవాడలో రోడ్డుపైనే సామానులు

ప్రకాశం బ్యారేజీ వద్ద బోటు పనులు
పరిశీలిస్తున్న ఉమామహేశ్వరరావు

విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో అన్నదానం

విజయవాడలో బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబురావు, వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి, కె.ప్రభాకర్‌రెడ్డి తదితరులు

విజయవాడలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

విజయవాడలోవరదకు పాడైన వస్తువులు

సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

విజయవాడలో సిపిఎం ఏర్పాటు చేసిన అన్నదానం



విజయవాడలో చెత్త తొలగిస్తున్న సిబ్బంది

విజయవాడలో దుస్తులు ఆరబెట్టుకుంటున్న దృశ్యం

భవానీపురంలో సరుకులు
అందిస్తున్న మంత్రి వాసంశెట్టి

వరదకు తడిసిన బైకులు

విజయవాడలో
తగ్గని వరద



విజయవాడలో వరద నీటిని తోడుతున్న దృశ్యం

విజయవాడలో తగ్గని వరద నీరు

జగ్గయ్యపేటలో విరాళం అందిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటలో సిపిఎం ఏర్పాటు చేసిన అన్నదానం

మోపిదేవిలో చీరలు పంపిణీ చేస్తున్న బుద్ధప్రసాద్, అశోక్‌కుమార్

నందిగామలో సరుకులు అందిస్తున్న సిఐటియు నాయకులు

వత్సవాయిలో వరదకు కోసుకుపోయిన దారి

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 10వ తేదీ బూదవాడలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన లావుడియా నాగేశ్వర రావు కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బూదవాడలో నాగేశ్వరరావు కుటుంబాన్ని బుధవారం సిఐటియు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ నాగేశ్వరరావు కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయనకు ముగ్గురు పిల్లలున్నారని, వారిలో పెద్దమ్మాయి అంగవైకల్యంతో ఉందని కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నాగేశ్వరరావు మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని అన్నారు. బాధితులను పరామర్శించినవారిలో సిఐటియు నాయకులు కోటా రవికుమార్, దంతాల నరేంద్ర, మూడవత్ కృష్ణ, వివి రాంప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు

నేటికీ ముంపులోనే పంటలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని 11 గ్రామాల్లో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న, పెసర, పంటలు సాగు చేస్తుండగా, ఇందులో తీవ్రంగా ఈలప్రోలు గ్రామంలో వరి ఎక్కువగా నష్టపోవడం జరిగింది. ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారిని తైలజ పంట నష్టం పై మాట్లాడుతూ జూపూడి త్రిలోచనాపురం గ్రామాల్లో కూడా పంట నష్టం జరిగిందని తెలిపారు. ఈ క్రాఫ్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా వేస్తున్నట్లు తెలిపారు. నష్టపరిహారం సైతం ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేసిన వాళ్ళకి అందజేయడం జరుగుతుందని, లంక గ్రామాల్లో ఈ క్రాప్ నమోదు చేయించుకోని వారికి నమోదు పూర్తయిన వెంటనే నష్టపరిహారం అందుతుందని తెలిపారు. ఎలపోలు, గుంటుపల్లి గ్రామాల్లో రబీలో విత్తనాలు వేసుకోవడానికి గానూ ఎమ్‌టియు 1121,1125,1126 లాంటి స్వల్పకాలిక విత్తనాలను ఉపయోగించు కోవాల్సిందిగా శాస్త్రవేత్తల బృందం సూచించినట్లు తెలియజేశారు. పంట వేయడానికి సుమారుగా ఎకరానికి 35 వేల నుండి 50 వేలు వరకు పెట్టుబడి పెట్టినట్లుగా మొత్తం బురద మయం అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రబీ పంట వేసుకోవడానికి విత్తనాలు, ఎరువులు ఏపి సీడ్స్ వారి ద్వారా సబ్సిడీకి అందించాలని కోరుతున్నారు.

పలు ప్రాంతాల్లో బాధితులకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - భవానీపురం : వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలిపారు. బుధవారం వరద ప్రభావిత ప్రాంతాలైన ఏకలవ్య నగర్, జోజి నగర్, ఊర్మిళానగర్, పున్నమి ఘాట్, పడవలరేవు, తదితర ప్రాంతాలను బుధవారం పర్యటించి బాధితులను పరామర్శించారు

చెరువులా రహదారి

ప్రజాశక్తి - వత్సవాయి : పోలీస్‌స్టేషన్‌కి వెళ్లే రహదారిలో నిలబడిపోయిన వర్షపు నీరు, మండల కేంద్రమైన వత్సవాయిలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రహదారిలో వర్షపు నీరు నిలబడిపోయి ఆ రహదారిలో స్టేషన్‌కి వెళ్లటానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోకాలి లోతు నీళ్లు నిలబడిపోవడంతో ఆ రహదారి గుండా రైతులు ద్విచక్ర వాహనదారులు, పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలు వాళ్లు ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి చెరువులా తలపిస్తుంది. ట్రాక్టర్ల సహాయంతో రోడ్డుపై మట్టి తోలి నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. చిట్యాల వెళ్ళు డొంక రోడ్డు కోతకు గురైంది. ఆటోలు, ట్రాక్టర్లు వెళ్లే వీలులేకపోవడంతో రైతులు, ఇబ్బందులు పడుతున్నారు.

విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- నందిగామ : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో జరిగిన అరాచక చర్యలపై నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవి కిరణ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు విలేకరులతో మాట్లాడారు. అధికారం ఉందనే అహంకారంతో టిడిపి నేతలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దుకాణాల్లో రాయితీలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

విజయవాడలో బుడమేరు వరద ముంపు నుంచి బాధితులు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలు డబ్బులు కూడబెట్టుకుని కుటుంబ అవసరాలకు సమకూర్చుకున్న ఎలక్ట్రానిక్, ఫర్నిచర్ వస్తువులు, మోటారు వాహనాలు దెబ్బతిన్నాయి. తిరిగి రోజువారీ జీవితాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో పనికి వచ్చే వస్తువులకు మరమ్మతులు చేయిస్తున్నారు. అత్యవసరంగా అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఫర్నిచర్ దుకాణాల్లో వ్యాపారం జోరందుకుంది. ఇళ్లపైన ఉండే వాటర్ ట్యాంకులపైకి నీటిని తోడే విద్యుత్ మోటర్లు ఎక్కువ సంఖ్యలో దెబ్బతిన్నాయి. సాధారణంగా ఈ మోటర్ల మొత్తం కాలిపోయిన సందర్భాల్లో మరమ్మతులకు రూ.1500 తీసుకుంటారు. ప్రస్తుతం 2,500 నుంచి 3 వేల వరకు వసూలు చేస్తున్నారు. ధర పెంచారని మెకానిక్‌ను ప్రశ్నిస్తే మోటార్‌కు ఉపయోగించే బేరింగ్ ధర రూ.100 నుంచి రూ.150కి, 400 ఉండే ఎలక్ట్రికల్ కాయిల్స్ రూ.700 అయిందని పెంచక తప్పడంలేదని చెబుతున్నారు. ఫ్రిజ్‌లు, కూలర్‌లు, కొందరి ఇళ్లల్లోని ఫ్యాన్‌లు దెబ్బతినడంతో పెద్ద సంఖ్యలో వాటి మరమ్మతులు చేయిస్తున్నారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలు మరమ్మతులకూ ఇదే పరిస్థితి. ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. ఎలక్ట్రికల్, ఆటోమొబైల్ వస్తువులపై ఉన్న ధరలకన్నా కనీసంగా 10 నుంచి 15 శాతం వరకు డిస్కౌంట్ ఇచ్చేవారు. గిరాకీ పెరగడంతో షాపుల యజమానులు వస్తువుపై ఉన్న ధరనే వసూలు చేస్తున్నారు. వరద తగ్గిన తర్వాత ఇంట్లో ఉండటానికి కనీసంగా అవసరమైన మంచం, పరుపు సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఫర్నిచర్ దుకాణాలకూ గిరాకీ పెరిగింది. అందివచ్చిన వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఫర్నిచర్ షోరూమ్‌లు రాయితీలను ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నాయి. సర్వం కోల్పోయిన బాధితుడి వ్యధ ఒక వైపు అయితే దీనిని ఆసరాగా చేసుకుని మరో వైపు వ్యాపారాలు పెంచుకునేందుకు ఆయా షాపుల యజమానులు రాయితీలు ప్రకటిస్తున్నారు.

కబేళా పరిశ్రమలకు రూ.200 కోట్ల నష్టం

ప్రజాశక్తి - భవానీపురం

బుడమేరు వరదల వల్ల రూ. 200 కోట్ల మేరకు తీవ్రంగా నష్టపోయిన రామరాజ్యనగర్, కబేళ ప్రాంత పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యుత్తు ఛార్జీలు, జిఎస్టి చెల్లింపుల్లో రాయితీలు ఇవ్వాలని రామరాజ్య నగర్ (కబేళ) ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కా వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం కబేళా ఇండస్ట్రియల్ ఏరియాలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన బుడమేరు వరదల వల్ల కబేళా ఇండస్ట్రియల్ ఏరియాలోని పరిశ్రమలు ఏడు అడుగుల ఎత్తున వరదనీటితో ముంచెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో సుమారు 250 వరకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయని, రెండువేల మంది పైగా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పవర్ ఎండి చార్జెస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఎలక్ట్రిసిటీ డ్యూటీని తగ్గించాలని, కరెంటు ఛార్జీల్లో రాయితీలు ఇవ్వాలని కోరారు. జిఎస్‌టి నాలుగైదు నెలల తర్వాత కట్టేలా వెసులుబాటు కల్పించాలని, బ్యాంకులు ఇచ్చిన రుణాలపై వడ్డీలపై మినహాయింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముక్కా వెంకటేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలకు చెందిన మంగారావు, కె.రవి కిరణ్, అప్పారావు, ఏవీ ప్రకాష్, రిషికేష్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - వీరులపాడు : తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికురాలు మా జాన్ బిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కార్యాలయం ముందు ఈ మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి షేక్ మాజాన్‌బి విధులు నిర్వహిస్తున్నారని, బిల్లులు రాకపోయినా 5 రూపాయలకు వడ్డీలు తీసుకువచ్చి చాలీ చాలని వేతనాలతో విద్యార్థులకు భోజనం వడ్డించారని అన్నారు. ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించగా రాజకీయ ఒత్తిడి కారణంగా చేసినట్లు చెబుతున్నారన్నారు. వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకుపోతే గురువారం పాఠశాల తరగతులు బహిష్కరించి బంద్ చేపడతామని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు తొలగించిన స్వీపర్‌లను, నైట్ వాచ్‌మెన్ మధ్యాహ్న భోజనం సహాయకురాలు జ్యోతిని కూడా విధుల్లో తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారితో మాట్లాడారు. కార్మికులను విధుల్లో నుంచి తొలగించిన సమాచారం తనకు తెలీదని అధికారి సమాధానమిచ్చారని తెలిపారు. గ్రామ సర్పంచి రామావత్ కోటి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కొనసాగుతున్న సేవలు, భోజనం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల గ్రామంలోని విపరీతమైన నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని ఎస్‌టి కాలనీలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ పాలేరు పొంగిపొర్లి ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో అనేక ఇళ్లు నేలమట్టం అయ్యాన్నారు. పంట భూములకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాలకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించాలన్నారు. పాలేరుకు అవతల వైపు నుండి సిసి రోడ్డు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట రవికుమార్, షేక్ గౌస్ మియా, కె.వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.బాలాజీ, బి.కోటియ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఫెర్రీ రామాలయం వద్ద, కొండపల్లి శాంతినగర్‌లోని ఇందిరమ్మ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్మారక భోజన కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఐదు రోజులుగా వందలాది మంది కి ఇబ్రహీంపట్నం గాజుల పేట, ఇసుక రేవులు, ఫెర్రీ రామాలయం వద్ద, భోజనాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొద్ది మంది సహకరిస్తున్నారని, మరి కొంతమంది సహాయ సహకారాలు అందిస్తే ఇబ్రహీంపట్నం ఫెర్రీ రామాలయం వద్ద ఓ పూర్తి స్థాయి భోజనాల పంపిణీ శిబిరం, కొండపల్లి శాంతి నగర్ ఇందిరమ్మ కాలనీ వాసులకు మరో శిబిరం ఏర్పాటు చేసినట్లు ఇబ్రహీంపట్నం సిపిఎం కార్యదర్శి యమ్ మహేష్ తెలిపారు. పైడూరుపాడు, రాయనపాడు, దొనబండ పరిటాల గడ్డ మడుగు లోయ ప్రాంతాల్లో వలస కార్మికులు కంకర క్వారీలో పని చేసే వాళ్ళు ఉన్నారని వారికి కూడా ప్రభుత్వం సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి భోజనాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ సీతా, కృష్ణంరాజు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : పట్టణంలో 9,10వ వార్డుల్లో గల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కె.సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలు వరద బాధితుల సహాయార్థం 10,116లు ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు అందజేశారు.

హెల్ప్ యూనివర్సిటీ : ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్, అరుణ్ కిడ్నీ సెంటర్ అధినేత డాక్టర్ ఎన్. అమ్మన్న ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయక సామాగ్రిని అందజేశారు. అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ సమీపంలోని బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో డాక్టర్ అమ్మన్న బృందం బుధవారం పర్యటించింది. 1,500 కుటుంబాలకు ఈ సమగ్ర రిలీఫ్ కిట్లను అందజేసినట్లు డాక్టర్ అమ్మన్న ఈ సందర్భంగా తెలిపారు. అరుణ్ కిడ్నీ సెంటర్ ఆధ్వర్యంలో వేలాది మందికి కోవిడ్–19 మెడికల్ కిట్లను ఉచితంగా అందజేశామని డాక్టర్ అమ్మన్న పేర్కొన్నారు.

నందిగామ : ముంపు బాధిత మున్సిపల్ కార్మికులకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ అనాసాగరం, పాత కొత్త హరిజన వాడ, రైతుపేట డౌన్‌లలో వందలాది ఇల్లు ముంపునకు గురయ్యాయని ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మునిగిన ఇళ్ల రిపేరుకు రూ.25 వేలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, జర్నలిస్టు సంఘ నాయకులు ఆకుల వెంకట నారాయణ, సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నరేష్, సైదా పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సహాయ, పునరావాస పనులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి రూ.2 కోట్లు విరాళం చెక్కును జిఐఎఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి, జిఐఎఫ్ ఇండియా అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. **భవానీపురం :** విజయవాడలోని 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లో ముంపు వరద ప్రాంతాలలో మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి తిరుగుతూ నత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడారు. విజయవాడ వరదలలో కొన్ని వేల వాహనాలు దెబ్బతిన్నాయని. సిఎం చంద్రబాబు త్వరలోనే వాటి మరమత్తులు, ఇన్సూరెన్స్ కంపెనీలతో వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. **విస్సన్నపేట :** వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పుట్రేల, కలగర, కొండపర్వ గ్రామ పంచాయితీల్లో మొత్తం 24 కుటుంబాలకు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి గ్రామల సర్పంచులు, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయీస్ ఏపి మేడ్ సారథ్యంలో మండల పరిధిలోని దామూలూరులో 300 వరద బాధిత కుటుంబాలకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పది కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. మేడ్ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ చిరివెళ్ల కృపావతి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: తూర్పు ఇబ్రహీంపట్నం నివాసి అయిన గరిమెళ్ళ వెంకటేశ్వరరావు కుమారుడు ఎన్ ఆర్ ఐ గరిమెళ్ళ పూర్ణ అజేష్ ఆర్థిక సాయంతో వరద బాధితులకు సుమారు 1,000 కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం, కందిపప్పు, చింతపండు, ఉప్పు, కారం పసుపు తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. పంపిణీని మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.

వినతిపత్రం అందజేస్తున్న త్రిమూర్తులు, ఖాసీం

రైతులను ఆదుకోవాలని సిపిఎం వినతి

పెనమలూరు : కేంద్ర ప్రభుత్వం నుంచి వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన బృందం సభ్యులకు పెద్దపులిపాకలో పెనమలూరు మండల సిపిఎం తరపున అర్జీలు అందజేశారు. పంట నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలని, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, కృష్ణానది పక్కన రిటైనింగ్ వాల్‌ను చోడవరం వరకు ప్రభుత్వం నిర్మించాలని బృందం సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ప్రజానాట్య మండలి కష్ణజిల్లా కార్యదర్శి కాసిం, పెనమ లూరు మండలం సిపిఎం నాయకులు. మస్తా న్వలి, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శిపుసులూరి పాత లక్ష్మి, వలెమ్మ , దిసరి రవణమ్మ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందిన అవనిగడ్డ కు చెందిన టైలర్ కాశీ గుణశేఖర్ కుటుంబానికి ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాస్ రు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. గుణశేఖర్ మరణించిన విషయాన్ని అవనిగడ్డ టైలర్ల సంఘం శ్రీనివాస్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి డిగ్రీ చదువుతున్న గుణశేఖర్ కుమార్తెకు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్కు ర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ ప్రతినిధి విక్కు ర్తి రాంబాబు పున్నయ్య చౌదరి పాల్గొన్నారు

సమన్వయంతో పనిచేయాలి : నోడల్ అధికారి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : సమన్వయంతో పని చేసి విద్యాశాఖలో మరింత ప్రగతి సాధిద్దం అని ప్రభుత్వ పరీక్షల రాష్ట్ర సంచాలకులు, కృష్ణాజిల్లా నోడల్ అధికారి డి.దేవానందరెడ్డి సూచించారు.విద్యా శాఖలో జరుగుతున్న కార్యక్రమాలపై బుధవారం కష్ణా జిల్లా మచిలీపట్నం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉప,మండల విద్యాశాఖాధి కారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే ప్రతి విద్యార్థి వివరాలు యూడైస్ డేటాలో పొందుపరచాలని సూచించారు. ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఈ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని ఈ ప్రక్రియ వల్ల విద్యా శాఖలో జరుగుతున్న ప్రగతి వివరాలు తెలియజేయబడతాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడ చదివినా ఆ క విద్యార్థుల వివరాలు ఈ యుడైస్ డేటాలో తప్పనిసరిగా పొందుపరిచే విధంగా ఉప, మండల విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

అలాగే ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుడు అందు బాటులో ఉండాలనే లక్ష్యంతో సర్దుబాటు ప్రక్రియ చేయడం జరిగిందని కాబట్టి ఆయా పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరే విధంగా ఎంఈఓ లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం ,మాట్లాడడం నేర్చుకునేలా ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియ కొనసాగేలా ఎంఈఓ లు చొరవ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా, ఏడి లు ఉప, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-గుడివాడ :స్థానిక పెద్దఎరుకపాడులోని వార్పు వైళ్ళే రోడ్డు గుంతలు పడగా లక్ష రూపాయిల ఖర్చుతో గుంతలు పూడ్చడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పెద్దఎరికి పాడలో వార్డు టిడిపి ఇన్‌చార్జిలు దారపురెడ్డి మణేశ్వర రావు, దారపురెడ్డ శేషుల నెతృత్వంలో దాత కాగితాల ఏడుకొండల వితరణతో పుంపుల చేరువుకు, వార్పు వైవు వెళ్ళే రాహదారి గోతులును పూడుస్తున రోడ్డును మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లు పరిశీలించి ఏడుకొండలను సత్కరించారు. టిడిపి నాయకులు రామరాజు, పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 12వ తరగతి పూర్తి చేసిన తరువాత ఉన్నత విద్యను అభ్యసించేందుకుగాను అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందించేందుకుగాను సంతూర్ స్కాలర్‌షిప్ 2024కు అర్హులైన వారు ధరఖాస్తుచేసుకోవచ్చని సంస్థ ఇన్‌ఛార్జి ఎస్.ప్రతాప్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 1500 మంది అర్హత కల బాలికలకు ఈస్కాలర్‌షిప్ అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ట్యూషన్ ఫీజులతోపాటు ఇతర ఖర్చులను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ స్కాలర్‌షిప్‌కు ధరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి ఉయ్యూరు :

యోగాతో ఆరోగ్యం, ఆహ్లాదం సాధ్యమని ప్రముఖ న్యాయవాధి, టీడీపీ నాయకుడు గొట్టిపాటి రామకష్ణప్రసాద్ అన్నారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అవనిగడ్డ ఆధ్వర్యంలో గండిగుంట దత్తాశ్రమంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన చాంపియన్ పోటీ కార్యక్రానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులు, యోగాభ్యాసకులనుద్దేసించి మాట్లాడి జ్యోతి చేసి పోటీలు ప్రారంభించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ట్రెడిషన్యోగ సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో జి.దేవిప్రియ ప్రథమ, పి. సంయుక్త ద్వితీయ జి. శ్యామప్రియ తతీయ స్థా నం సాధించారు. బాలుర విభాగంలో పిఎల్వి శశిభూషణ్, ఆర్. తేజకార్తీక్, కె.క్యాతిక్ వరుసగా మూడు స్థానాలు సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో జి.హేమాక్షి, ఎం. వెన్నెల, పి. పవిత్ర మొదటి మూడుస్థానాలు కైవసం చేసుకున్నారు. బాలుర వి భాగంలో వి. ఆకాశ్, ఎం. భువన్, కె. కమలసాయి చరణ్, వరుసగా మూడు స్థానాలు సాధించారు. విజేతలకు జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్రనాథ్ బెనర్జీ, ట్రె జరర్ జగదీశ్, ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎ.రాధిక మెడల్స్ , గుర్తింపు పత్రాలు అందించి అభినందించారు.

బాధితులకు పలువురి సాయం, భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని కౌతరం కాలువ గట్ల మధ్యలో నివాసం ఉంటున్న 23 చెంచు కుటుంబాలను వర్షాలు ఇళ్లను ముంచెత్తాయి. వారు కవుతరం మెయిన్ స్కూల్లో పునరావాస కేంద్రంలో తలదాచుకున్నారు వారికి రాష్ట్ర ప్రభుత్వం రైస్, కంది పప్పు, నూనె, పంచదార తో కూడిన కిట్లను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తాసిల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ షకీలా బేగం, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమా మహేశ్వరరావు, వీఆర్వో మల్లికార్జునరావు పాల్గొన్నారు. **చల్లపల్లి :** వరద బాధితులకు ఐవీఎం ట్రస్ట్ సేవలు అపూర్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం ఆముదార్లంక గ్రామంలో రూ.4లక్షల 80 వేలు వ్యయంతో 400 నిరుపేద వరద బాధిత కుటుంబాలకు ఐవీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకులు, దుప్పట్లను అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, యువ నాయకులు మండలి వెంకట్రాం వరద బాధితులకు పంపిణీ చేశారు. ఐవీఎం ట్రస్ట్ డైరెక్టర్ వేములపల్లి రోజా, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ నడకుదుటి ఆదిలక్ష్మి, టీడీపీ నాయకులు ముమ్మనేని రాజకుమార్ (నానీ) పాల్గొన్నారు. **మోపిదేవి :** అర్బన్ ప్రాంత గృహాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని లంక, ద్వీప గ్రామాల్లోని వరద బాధితులకు కూడా వర్తింపచేయాలని ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు ప్రతిపాదించారు. బుధవారం మోపిదేవి మండలం బొబ్బర్లంకలో తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో 300 వరద బాధిత కుటుంబాల వారికి ఎమ్మెల్సీ అశోక్ బాబు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు, లుంగీలు, టవల్స్ సహాయంగా అందించారు. టీడీపీ ఎన్నారై విభాగం ప్రతినిధి బుచ్చి రామప్రసాద్, టీడీపీ ఎన్నారై విభాగం ప్రతినిధులు లీలావతి, వేమూరి రవి, బుచ్చి రామప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జడ్పిటిసి మెడబలిమి మల్లికార్జునరావు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని మోపర్రు గ్రామానికి చెందిన ఉద్యోగులు డిఎస్‌పి ఎస్‌విబి శుర్రిటైర్డ్ సిఐ దేవరపల్లి జాకబ్, గుడివాడ విస్తరణ అధికారిలు కలసి తమ స్వగ్రామం వరద ప్రభావంతో ముంపుకు గురైన విషయం తెలుసుకుని సుమారు వెయ్యి మందికి భోజనం ఏర్పాట్లు చేసినట్లు వెంకటేశ్వరరావు వివరిం చారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు అనిల్ కుమార్ పాల్గొన్నారు. అమరావతి సేవా ఫౌండేషన్ విజయవాడ వారి సౌజన్యంతో ఆ గ్రామంలోని సుమారు 550 కుటుంబాలకు ఏడు రకాల కూరగాయలను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అట్లూరి శ్రీనివాస్, సూరవనేని వెంకట సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి పాల్గొన్నారు. **గన్నవరం :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో 200 మంది వరద బాధితుల కోసం కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు. సమితి ఉపాధ్యక్షులు ఈడ్పుగంటి రవి కిరణ్, కామినేని తేజ కష్ణ కుమార్, రవి కష్ణ కుమార్, గ్రామ సర్పంచ్, కాకొల్లు అన్నామణి, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకష్ణ పాల్గొన్నారు. **గుడివాడ :** పండ్ల వర్తక సంఘం రూ.లక్షరూపాయిల విలువగల నిత్యవసరవస్తువులు అందించడం అభినందనీయమని టిడిపి నాయకులు కామేపల్లి తులసీబాబు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పండ్లవర్తక సంఘం కార్యాలయం వద్ద నందివాడ బుడమేరు ముంపు బాధితులకు ఉపయోగపడే లక్ష రూపాయిల విలువ చేసే నిత్యావసరవస్తువులను టిడిపి నాయకుడు తులసీబాబుకు అందజేశారు. మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్, మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్య, జనసేన నాయకులు సందు పవన్, కోయిలాపు రాము పాల్గొన్నారు. అలాగే జిల్లా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి మిత్రబందం లక్ష రూపాయలు వితరణతో పాటు 1500 మందికి అహార ప్యాకేట్లు బుధవారం అందజేశారు. సింగంశెట్టి సుమన్, నిమ్మగడ్డ అరవింద్, మనోజ్, బిజ్జల ప్రణీత్, భూపతిరాజు పాల్గొన్నారు. అలాగే వరద పంపు గ్రామాల్లోనీ ప్రజలకు ప్రభుత్వం అందించిన నిత్యవసరాలు, మండలంలోని పునరావాస కేంద్రాల వద్ద దాతలు అందించిన భోజనాలను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందజేశారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం కాజ గ్రామంలోని ఎస్టీ కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరు కుటుంబాలకు సంబంధించిన గహాలు ప్రమాదవశాత్తు కాలిపోగా బాధితులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించి నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు బోనస్ అందజేత

ప్రజాశక్తి - మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి శివారు రావివారిపాలెం విజయ పాల కేంద్రం వద్ద సొసైటీ పాల బోనస్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పాల కేంద్రంలో 140 మంది పాల రైతులకు 1,45,000 సొసైటీ బోనస్‌గా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామర్రు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ సి.హెచ్ గోపీనాథ్ సూపర్వైజర్ వరప్రసాద్, పాలకేంద్రం ప్రెసిడెంట్ రావి లక్ష్మణరావు చేతుల మీదుగా పాల రైతులకు బోనసులు పంపిణీ చేశారు. మొదటి బహుమతి బూసి బాబురావు 7,747 రూపాయలు ప్రోత్సాహ బహుమతి స్టాండ్ ఫ్యాన్ అందించారు. రెండవ బహుమతిగా రావి శ్రీధర్ 6,954 రూపాయలు టేబుల్ ఫ్యాన్ అందజేశారు. అలాగే మూడో బహుమతిగా బడుగు బాబురావు 6,030 రూపాయలు సీలింగ్ ఫ్యాన్ అందజేశారు. మిగిలిన రైతులకు నగదు బోనస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రావి ప్రభు ప్రసాదు(బొట్టు), బండి రామకష్ణ మరియు పాల బోనస్ సభ్యులు పాల ఉత్పత్తిదారులు రైతులు పాల్గొన్నారు.

వరి పైరు రక్షణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా గన్నవరం మండలంలోని ముస్తాబాద్ లో ముంపుకు గురై కుళ్ళిపోతున్న వరి పొలాలను ,మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ తేజస్వి బుధవారం సందర్శించారు. వరి పంట పిలకల దశలో నీట మునిగినా ఐదు రోజుల వరకు ఎటువంటి నష్టం ఉండదని, నీటిని తీసేసిన తర్వాత ఎకరానికి 20 కేజీల యూరియా 20 కేజీల పొటాష్ అదనంగా వేసుకోవాలని ఆమె రైతులకు తెలిపారు. ఈ బూస్టర్ డోస్ వేసుకోవడం వల్ల మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుందని, కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బన్డిజం లేదా రెండు గ్రాములు కార్బన్డిజం, మాన్కోజెబ్ కలిసిన మిశ్రమమును పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు.

నానో మెటీరియల్‌పై అవగాహన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్సిటీ రసాయన విభాగంలో బుదవారం నానో మెటీరియల్స్ మీద జెఎన్‌టి యు హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ బి. రమాదేవి వక్తగా అతిదోపన్యాసం చేసారు. ఈ సందర్భంగా రమాదేవి విద్యార్థులకు నానో మెటీరియల్స్ తయారీ వివిధ రంగాలలో వాటి ఆవశ్యకత, నానో మెటీరియల్స్ లో గల విస్తత పరిశోధన అవకాశాల గురించి వివరించారు. అంతేగాక విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి నుంచే పరిశోధన అంశాల గురించి అవగాహన ఏర్పరుచుకుంటే జీవితం లో ఉన్నతంగా స్థిర పడవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమాదేవిని యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎమ్. వి. బసవేశ్వర రావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామ శేఖర రెడ్డిలు ఘనంగా సన్మానించారు.

బస్‌పాసులు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాటూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 100 మంది విద్యార్థినులకు ఉచిత బస్ పాస్లు బుధవారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్, ప్రముఖ్య పారిశ్రామిక వేత్త బారుకాటి ప్రసాద్ రాజు పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పేరు ప్రఖ్యాతులు గడించాలన్నారు. క్లబ్ సెక్రటరీ నెల్లి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆహ్మద్, ఆర్టీసీ ఉద్యోగి శివన్నారాయణ, పాఠ శాల హెచ్ఎం రమాదేవి పాల్గొన్నారు.అలాగే పాఠశాలకు చెందిన విద్యార్థినికి క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో సైకిల్ను పారిశ్రామిక వేత్త బారుకాటి ప్రసాద్ రాజు అందజేశారు.

రోడ్లపై చెత్త తొలగింపు

ప్రజాశక్తి-చల్లపల్లి : సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా విడిచిపెట్టాలని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ కోరారు. బుధవారం ఉదయం చల్లపల్లిలోని సాయి నగర్, భవగ్ని నగర్ ప్రధాన రహదారిలో స్వచ్ఛ కార్యకర్తలు పారిశుద్ధ్య సేవలు అందించారు. రోడ్డుకి ఇరువైపులా రోడ్డుపై చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ టీ.పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ బ్యాంక్ రూ.10 లక్షల విరాళం

విజయవాడ : బుడమేరు వరద బాధితుల సహాయార్థం నగరంలోని గాంధీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గం రూ.10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి చైర్మన్ వేమూరి వెంకట్రావు మంగళవారం సిఎం కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా వేమూరి వెంకట్రావు పత్రికల వారితో మాట్లాడుతూ పాయకాపురం, సింగ్‌నగర్ ప్రాంతాల్లో వరదల వల్ల ప్రజలకు జరిగిన అపార నష్టానికి గానూ తమ వంతు సాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యుం అన్సారి, పాలకవర్గ సభ్యులు సగ్గుర్తి నాగేశ్వరరావు, సుకర కిషోర్ బాబు, బ్యాంకు సభ్యులు వీరారెడ్డి, సజ్జా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారని బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.బి. పద్మిని తెలిపారు.

ఆరబెట్టిన పుస్తకాలు

నీట మునిగిన జాకీర్ హుస్సేన్ కళాశాల

ఇప్పటికీ బురదనీటిలోనే కళాశాల గ్రౌండ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అకాల వరదలలో ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడంతో ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల పూర్తిగా నీటిలో మునిగింది. 1974లో ఇందిరాగాంధీ ప్రారంభించిన ఈ కళాశాల నాటి నుండి ఎన్నో తరాలకు ఉత్తమ విద్యను అందించి, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన అలనాటి డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల వరద బురదలో చిక్కుకుపోయింది. వరద నీటిలో మునిగి కళాశాలలో పుస్తకాలు, ఆఫీసు సంబంధించిన స్టేషనరీ, ఫర్నిచర్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్‌లు సైతం వరద బురదమయమయ్యాయి. కళాశాల ముంపుతో సుమారు రూ.20 లక్షలు నష్టం వాటిల్లిందని కళాశాల యాజమాన్యం తెలిపారు. కళాశాల ఒకవైపు వరద తాకిడితో ప్రహరీ పూర్తిగా పడిపోయింది. ఇప్పటికీ కళాశాల గ్రౌండ్ మొత్తం నీటితో నిండి ఉంది అని యాజమాన్యం తెలిపింది. తరగతి గదులు, ఆఫీస్‌లోకి వరద నీరు చేరిపోయింది. నష్టపోయిన కళాశాల, ల్యాబ్స్, లైబ్రరీ పునరుద్ధరణకు సహాయ సహకారాలు అందించాలని కళాశాల యాజమాన్యం అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

నీరు నిల్వ లేకుండా చూడాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : వరద నీరును నిలువ ఉండ కుండా చూసు కోవా లని వ్యర్థాలను ఎప్పటి కప్పుడు తీసేయాలని విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం నందమూరి నగర్, వాంబే కాలనీ, కండ్రిక సెంటర్, సివిఆర్ ఫ్లైఓవర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ ధ్యానచంద్ర పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నందమూరి నగర్ లో పర్యటించి అక్కడ ఉన్న భూగర్భ డ్రైనేజీను, పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఒకటైన నందమూరి నగర్ లో అక్కడున్న ప్రజలతో మాట్లాడి విజయవాడ నగరపాలక సంస్థ వారు పైప్లైన్ ద్వారా తాగునీటి కులాయికి సరఫరా చేస్తున్న నీటిని కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించాలని, త్రాగుటకు టాంకర్లతో సురక్షితమైన త్రాగు నీటిని సరఫరా చేస్తున్నామని, కేవలం ఆ నీటిని తాగమని ప్రజలను కోరారు.

చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో దుర్గా ప్రసాద్ అరెస్టు ?

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం
ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన ఎంపిపి పాలడుగు జ్యోత్స్న భర్త పాలడుగు దుర్గా ప్రసాద్‌ను బుధవారం తెల్లవారుజామున తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో జోగి రమేష్‌తోపాటు నిందితుడిగా ఉన్న దుర్గా ప్రసాద్ ఎన్నికలకు కొద్ది రోజులు ముందు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజీపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి జె.నివాస్

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి జె.నివాస్, చిత్రంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - విజయవాడ : వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజీ ద్వారా వీలైనంత అధిక మద్దతు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకులు కూడా బాధిత ప్రజలకు భరోసా కల్పించడంలో కీలక భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కోరారు. బుధవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు, ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా వరద ప్రభావిత ప్రజలకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన సహాయసహకారాలకు ప్రతిపాదనల రూపకల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా జె.నివాస్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల నష్టపోయిన ప్రజలకు రీషెడ్యూలింగ్‌కు మించి సహాయసహకారాలు అందించాలనేదే సిఎం ఆకాంక్ష అన్నారు. రుణాల రీషెడ్యూలింగ్, వినియోగ రుణాల్లో వెసులుబాటు, కొత్త రుణాల మంజూరుకు సంబంధించి వరద ప్రభావిత ప్రాంతాల్లోని బ్యాంకు శాఖలు తమ పరిధిలో ఇప్పటికే వివిధ రకాల రుణాలు పొందినవారు, వినియోగ రుణాలు పొందిన వారు, రుణాల మొత్తం, రుణ ఖాతాలు, జరిగిన నష్టం విలువ తదితర వివరాలతో సమాచార నిధి (డేటా బేస్) రూపొందించాలని తెలిపారు. సమావేశంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రతిఒక్కరి నష్టాన్ని గణిస్తాం : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ, పరిసర వరద ప్రభావిత ప్రాంతాల్లో గహాలకు, వ్యాపార వాణిజ్య ఆస్తులకు జరిగిన నష్టాన్ని యాప్‌లో నమోదుచేసే ప్రక్రియ అర్బన్ ఏరియాలో దాదాపు పూర్తికావొచ్చిందని, గ్రామీణ ప్రాంతంలోనూ శరవేగంగా జరుగుతోందని.. అయితే ఇంకా ఎవరైనా మిగిలిఉంటే వారు ఈ నెల 12న తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదిస్తే ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి, నష్ట నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ వరద ప్రభావంపడిన 32 వార్డులు, అయిదు గ్రామాల్లో రక్షణ, ఉపశమన చర్యలు విజయవంతంగా చేయడం జరిగిందని.. ఇప్పుడు పునరావాస చర్యలను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్యూమరేషన్ బందం ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ నెల 12వ తేదీన తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. నష్ట గణనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్లలో సబ్ కలెక్టర్ కార్యాలయం (0866 2574454), విజయవాడ మున్సిపల్ కార్యాలయం (8181960909) సంప్రదించి ఎన్యూమరేషన్‌ను పూర్తిచేయించుకోవచ్చని వివరించారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాల్లోనూ ఎన్యూమరేషన్‌కు బుధవారం మధ్యాహ్నం యాప్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సృజన బుధవారం సందర్శించారు. క్లెయిమ్‌ల స్వీకరణ, సెటిల్‌మెంట్‌కు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడుతూ ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా, బీమా కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇప్పటికే అయిదు వేల వరకు క్లెయిమ్‌లు రాగా నాలుగు వేల వరకు క్లెయిమ్‌లను అక్కడికక్కడే సెటిల్‌మెంట్‌కు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. డాక్యుమెంటేషన్ తదితర విషయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కేంద్రంలో సేవలందించడం జరుగుతోందని కలెక్టర్ సృజన వివరించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డిఒ బిహెచ్ భవానీ శంకర్ తదితరులు ఉన్నారు.

ఆర్‌ఎం హీరో ప్రీమియం షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 35 సంవత్సరాలుగా టూ వీలర్ వాహన రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన విజయవాడ ఆర్.ఎం హీరో తన ప్రీమియం షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అధునాతన మోడల్స్‌ను అందించడంతో పాటు కస్టమర్స్ అందరికీ ప్రీమియం అనుభవాన్ని పరిచయం చేసేందుకు ఈ నూతన ప్రీమియం షోరూమ్‌ను తీసుకువచ్చినట్లు ఆర్‌ఎం హీరో ప్రీమియ షోరూమ్ నిర్వాహకులు తెలిపారు. బందర్ రోడ్‌లోని లబ్బీపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఎం హీరో ప్రీమియ షోరూమ్‌ను జోనల్ హెడ్ రాము రావు, వ్యాసరాజ్, ఏరియా మేనేజర్ విజయ్ కన్నన్‌తో కలిసి బుదవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షో రూమ్ మేనేజర్ అంజి మాట్లాడుతూ మొట్టమొదటి ప్రీమియ షోరూంను విజయవాడలో ప్రారంభించడం నగరవాసులకు చక్కని శు భవార్తని అన్నారు. 35 సంవత్సరాలుగా టూ వీలర్ వాహనరంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన ఆర్‌ఎం హీరో అందరికీ సుపరిచితమేనని అన్నారు. తమ వద్ద అత్యాధునిక మోడల్స్ 160 సిసి నుండి 400 సిసి వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆన్ రోడ్ వెహికల్స్ తో పాటుగా ఆఫ్ రోడ్ వెహికల్స్ ని కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు.

రాష్ట్ర పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తిరువూరు : 14,15వ తేదీల్లో కోనసీమ జిల్లా అమలా పురంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు క్రీడాకారులు ఎంపికయ్యారు. సబ్ జూని యర్ విభాగంలో వి సువర్ణ, రావూరి పాంచ జన్య మాస్టర్స్ విభాగంలో దొడ్డ రాజా, కొత్తూరు అరుణ్ సుబ్బారావు పోటీలకు అర్హత పొందారని కోచ్ మల్లేశ్వరరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు బుధవారం అభినందించారు

అవార్డ్స్ విజేతగా ది వాటర్ బేస్ సంస్థ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్ఎంఈ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ 2024 విజేతగా ది వాటర్ బేస్ లిమిటెడ్ ఎంపికయింది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన కార్యక్రమం లో కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా వాటర్ బేస్ డైరెక్టర్ రమాకాంత్ ఆకుల అందుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని సంస్థ కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో. వివరాలను తెలిపారు. 2024లో ఫుడ్, అగ్రో, హార్టికల్చర్ ప్రొడక్ట్స్ విభాగంలో విజేతగా నిలిచిందన్నారు. వాటర్‌బేస్ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ 2024లో రొయ్యల ఆక్వాకల్చర్, ఆహారం, వ్యవసాయం, ఉద్యానవన ఉత్పత్తులు విభాగంలో అగ్రగామిగా నిలిచి విజేతగా ఎంపికైందన్నారు. నాణ్యత, కస్టమర్ సంతృప్తి, నమ్మకమైన పనితీరు పట్ల నిబద్ధతతో పాటు భారతీయ ఆక్వాకల్చర్ పరిశ్రమకు వాటర్‌బేస్ అందించిన ముఖ్యమైన సహకారం ఈ అవార్డుతో గుర్తించబడిందన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - విజయవాడ : ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కృష్ణలంక పోలీసులు కాపాడారు. బుధవారం సాయంత్రం 06.30 గంటల ప్రాంతంలో పోలీస్ కంట్రోల్ రూంకు ఒక వ్యక్తి ఫోన్ చేసి ఒక వ్యక్తి బందరు లాకులు వద్ద కాలువలో దూకినట్లు సమాచారం అందించారు. వెంటనే కంట్రోల్ రూం పోలీస్ వారు కృష్ణలంక బ్లూకోల్ట్ సిబ్బందికి సమాచారం అందించగా, వెంటనే కృష్ణలంక బ్లూకోల్ట్ పి.సి.2365 వి.నాగేశ్వరరావు, హెచ్.జి.885 అబ్దుల్ మజీద్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని బందరు కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని పక్కనే ఉన్న ప్రజల సహాయంతో తాడుతో కాపాడి, స్టేషన్‌కు తీసుకొచ్చారు. వికాస్ (20) అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. మద్యం తాగినందుకు తండ్రి మందలించగా బందరు లాకులు కాల్వలో దూకాడు. దీంతో సదరు యువకుడి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ కౌన్సిలింగ్ చేసి ఇంటికి పంపించారు. సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.